పత్రికాప్రకటన

# పవర్ లిఫ్టర్ షేక్ సాదియా అల్మాస్ ను అభినందించిన క్రీడా మంత్రి

అమరావతి,ఫిబ్రవరి 7 : ఆసియా పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్-2021 లో మూడు స్వర్ణ, ఒక వెండి పథకాన్ని సాదించిన పవర్ లిఫ్టర్ షేక్ సాదియా అల్మాస్ ను రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక,యువజన శాఖ మంత్రి ముత్తం శెట్టి శ్రీనివాసరావు అభినందించారు. గత ఏడాది డిశంబరు చివరి వారంలో టర్కీలోని ఇస్తాన్బుల్ నగరంలో జరిగిన ఆసియా పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్-2021 రాష్ట్రం నుండి పాల్గొని మూడు స్వర్ణ, ఒక వెండి పథకాన్ని సాధించిన పవర్ లిఫ్టర్ షేక్ సాదియా అల్మాస్ సోమవారం రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, యువజన శాఖ మంత్రి ముత్తం శెట్టి శ్రీనివాసరావు ను సచివాలయంలో  మర్యాదపూర్వకంగా కలిశారు. 2017 నుండి పవర్ లిఫ్టింగ్ పోటీల్లో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో తాను ఇంతవరకూ సాదించిన విజయాలను, పథకాలను మంత్రికి వివరించారు.  పవర్ లిఫ్టింగ్ లో మూడు స్వర్ణ పథకాలను సాదించి స్ట్రాంగ్ ఉమెన్ ఆఫ్ ఏసియాగా నిలిచిన సాదియా అల్మాస్ ను మంత్రి అభినందిస్తూ భవిష్యత్తులో మరిన్ని పథకాలను సాదించి దేశానికి, రాష్ట్రానికి మంచి పేరు తేవాలని అభిలషించారు. ప్రభుత్వ పరంగా అన్ని విధాలుగా ప్రోత్సహిస్తామని, వైఎస్సార్ క్రీడా పురస్కారాల్లో భాగంగా రూ.5.00 లక్షల నగదు బహుమతిని వెంటనే ఆమెకు అందేలా చర్యలు తీసుకోవాలని క్రీడా శాఖ అధికారులను మంత్రి ఆదేశించారు.  రాష్ట్ర క్రీడల శాఖ ఫ్రిన్సిఫల్ సెక్రటరీ సాయిప్రసాద్, కోచ్ షేక్ సందాని ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

(ప్రచార విభాగం సమాచార శాఖ అమరావతి సచివాలయం వారిచే జారీ చేయడమైనది)